## కోతుల దాడిలో ఒకరికి తీవ్ర గాయాలు

కృష్ణకాలనీ, అక్టోబర్ 7 : కోతుల దాడిలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కృష్ణకాలనీకి చెందిన రిటైర్డ్ సింగరేణి కార్మికుడు పాకిపెల్లి నర్సింగ్‌కు శనివారం తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం నిద్ర లేచి తన కాలకృత్యాలు తీర్చుకుంటున్న క్రమంలో ఒక్కసారిగా కోతుల గుంపు వచ్చి నర్సింగ్‌పై దాడి చేశాయి. దీంతో ఆయన కాలితొడకు తీవ్ర గాయమైంది. వెంటనే కుటుంబ సభ్యులు ఫస్ట్ ఎయిడ్ చేసి, మెరుగైనా చికిత్సం కోసం ఆస్పత్రికి తరలించారు.

# బీసీలకు ప్రభుత్వం చేయూత

- రూ.లక్ష సాయంతో వారి కుటుంబాల్లో వెలుగులు
- మరో పదేళ్లు సీఎం కేసీఆర్ పాలనే..
- డోర్నకల్‌లో 1200మందికి దళితబంధు
- ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్
- బీలకు రూ.కోటి 88లక్షల విలువైన చెక్కుల పంపిణీ



మరిపెడలో మాట్లాడుతున్న డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

మరిపెడ, అక్టోబర్ 7 : వృత్తిదారుల జీవితాల్లో వెలుగులు నింపి వారికి ఆర్థిక భరోసాను కల్పించాలన్న సంకల్పంతో సీఎం కేసీఆర్ బీసీలకు రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తున్నారని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన 188 మంది బీసీ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గొల్లకురమలకు రూ.లక్షా75వేలతో గొర్రెల యూనిట్లు, మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లలతో పాటు రాయితీపై వాహనాలు, నాయీ బ్రాహ్మణులు, రజకులకు రాయితీపై విద్యుత్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే బీసీబంధు ద్వారా కులవృత్తిదారులకు రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. తొలివిడతగా రూ.3కోట్లతో 300 మందికి అందిస్తున్నట్లు చెప్పారు. రెండో విడతలో రూ.కోటి 88లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గంలో అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా దళితబంధు పథకం ద్వారా 1200 మంది దళితులకు యూనిట్లు అందజేశామన్నారు. జాతిపిత గాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం.. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కలలుకన్న అణగారిన వర్గాల అభ్యున్నతిని సీఎం కేసీఆర్ ప్రభుత్వం సాకారం చేస్తున్నదన్నారు. స్వరాష్ట్ర సాధన అనంతరం పల్లెల్లో జరుగుతున్న ప్రగతితో గ్రామ పంచాయతీలకు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో పట్టణాలకు వలస వెళ్లిన వారు తిరిగి పల్లెలకు చేరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేళ్లకాలంలోనే వ్యవసాయ రంగం విశేషమైన ప్రగతి సాధించి, దేశానికి అన్నపెట్టే రాష్ట్రంగా తెలంగాణ ఎదిగిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతికి మోకాలడ్డుతున్నదన్నారు. కోట్లాడి సాధించుకున్న తెలంగాణ దోపిడీదారుల పాలు చేసుకోవద్దని, ప్రతి ఒక్కరూ విచక్షణతో ఆలోచించి సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ప్రజాశీస్సులతో మరో పదేళ్లు ముఖ్యమంత్రి కేసీఆర్ సుభిక్ష పాలన కొనసాగనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ తేజావత్ శారద, ఎంపీపీలు గుగులోత్ అరుణారాంబాబు, ఉమామల్లరెడ్డి, వల్లూరి పద్మావెంకటరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ సింధూరాకుమారి, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, నాయకులు అయూబ్ పాషా, సయ్యాద్ లతీఫ్, మక్సూద్, హుస్సేన్, రైతుబంధు సమితి సభ్యులు మంగపతి రావు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రఘురాం, కమిషనర్ రాజు, కౌన్సిలర్లు మాచర్ల శ్రవంతీభద్రయ్య, సుజాతావెంకన్న పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి కళ్లకద్దుకుంటున్నారు..

- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన
- ప్రతిపక్షాలను ప్రజలు నమ్మేస్థితిలో లేరు..
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- గూడూరు మండలంలోని 12 గ్రామాల్లో సుడిగాలి పర్యటన
- రూ.22కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు అబ్బయ్యను పార్టీలో చేర్చుకున్న ఎమ్మెల్యే

గూడూరు, అక్టోబర్ 7 : నిరంతం ప్రజలకు అందుబాటులో ఉండడంతోపాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలు బీఆర్‌ఎస్‌పార్టీని కళ్లకు అద్దుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించి సీఎం కేసీఆర్‌కు మరో గిఫ్ట్ అందిస్తామని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే 12 గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. రూ.22కోట్లతో బీటీ, సీసీ రోడ్లు, జీపీ భవనాలు, కమ్యూనిటీ భవనాలకు శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గుర్తించాలన్నారు. నాడు వైద్యం, విద్య కోసం వరంగల్, హైదరాబాద్ వంటి పట్టణాలకు వెళ్లాల్సివచ్చేదని, నేడు సీఎం కేసీఆర్ ఆశ్వీరాదంతో తొమ్మిదిన్నర సంవత్సరాల్లో వేల కోట్ల రూపాయల అభివృద్ధి సాధించామన్నారు. ఆసరా పింఛనన్ పథకం వృద్ధులు, దివ్యాంగులకు ఆసరాగా నిలిచిందని, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల ఇండ్లలో భరోసా నింపిందన్నారు. రైతుబీమా, రైతుబంధుతో వ్యవసాయాన్ని పండుగ చేశామన్నారు. దళితుల జీవితాల్లో దళితబంధు పథకం, బీసీలో బీసీబంధు పథకం, గృహలక్ష్మి పథకాలు వెలుగులు నింపుతున్నాయని, నిరంతర విద్యుత్, తాగు, సాగు నీరు అందించి ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వం దేశంలో కేవలం బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని, అన్నం పెట్టే నాయకుడు సీఎం కేసీఆర్‌కు దీవెలను అందిస్తారన్నారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు కామగాని అబయ్యను బీఆర్‌ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు కాసీం, వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, ముక్కా లక్ష్మణ్‌రావు, పూజా రమేశ్, రాధానర్సింహాఇనాయక్, కట్ల భవానీ విష్ణు, బాలూనాయక్, శశికళ, వేం శైలజామోహన్‌రెడ్డి, ఎంపీటీసీ బోడ కిషన్, రమామన్మోహన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, రహీం, నాయకులు రమణారెడ్డి, యశ్‌పాల్‌రెడ్డి, ఆకుల రమేశ్, బానోత్ రామన్ననాయక్, శోభన్‌రెడ్డి, కోడి రవి, బెజ్జం రమేశ్, బోడ ఎల్లయ్య, శివ, నవీన్, ప్రవీణ్, నాగరాజు, వీరన్న, భిక్షపతి, జంపయ్య పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా**

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 7 : రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ భవేశ్‌మిశ్రా తెలిపారు. శనివారం ఆయన సమీకృత కలెక్టరేట్‌ను సందర్శించి మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా భూపాలపల్లికి చేరుకుంటారని, అనంతరం కలెక్టరేట్, జిల్లా పోలీస్ కార్యాలయాలను ప్రారంభిస్తారన్నారు. రెండో విడుత డబుల్ బెడ్ రూమ్, దళితబంధు, గృహలక్ష్మి లబ్ధిదారులకు మంత్రి మంజూరు పత్రాలను అందజేస్తారన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సైనసైటీస్ సతాయిస్తుందా..**



★నిరంతరం ముక్కు కారడం, తలనొప్పి, తుమ్ములు రావడం, స్వాసాడక పోవడం ఉంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214.
NTW-315035

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**RENT**

★వరంగల్ బీటుబజార్ అయ్యగారి దొడ్డి ఎదురు గల్లీలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 2,000 Sft. గలది. కిరాయికి ఇవ్వబడును. ఆఫీసులకు, షాపులకు, గోదాములకు అనువైనది. సంప్ర: 9700386212.
NTW-321567

**PLOT FOR SALE**



★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183– 300 చ||గ||ల ప్లాట్స్, గ|| 19,999/– బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932

**HOUSE FOR SALE**

★Near Water Tank, Nakkalagutta (Prime Location), Hanamkonda. 427 Sq.Yards House for Sale, Cont: 7731060830, 7036843690.
NTW-00

**WANTED**

jobs Apply Now!

★Wanted Pharmacy Manager, HR Manager, Maintenance (MEP) Manager, Front Office Executive, Financial Counsellor for reputed Warangal Hospital. Cont: 7337313271, 9949499959.
NTW-00

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

★RRR కు దగ్గరలో DTCP Approved Layout @ 4999/-. Company లో పనిచేయుటకు Marketing Directors Part Time/ Full Time, Salaried Free-lancers కావలెను. Cont: 8712379382, 9391665516.
NT-318390

★Wanted ITI/Diploma Candidates (0-3 Yrs Exp.) in Volty Nxt Energy. IDA Kukatpally, Hyderabad. Ph: 9030307382, 9701404676.
NT-318339

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565